ప్రజాశక్తి
బుధవారం 9 నవంబర్ 2022 8 పేజీలు



గుంటూరు పల్నాడు

ఓటర్లపై పార్టీల కుస్తీ

- నమోదు, తొలగింపులపై ప్రధాన పార్టీల దృష్టి
- నేడు డ్రాఫ్టు నోటిఫికేషన్ విడుదల
- కొత్త ఓటర్ల చేరికకు అవకాశం
- జనవరికి తుది జాబితాల వెల్లడి



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఓటర్ల జాబితాల్లో మార్పులు, చేర్పులపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఈ జాబితాలు కీలకం కానున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే జాబితాల్లో చేర్పులు, తొలగింపులపై కసరత్తు చేస్తున్నాయి. అన్ని పార్టీలు నియోజకవర్గాల వారీగా జాబితాలను స్థానిక నాయకులకు ఇచ్చి ఆయా గ్రామాలు, పట్టణాల్లోకి కొత్తగా వచ్చిన వారు, స్థానికంగా ఉండని వారి వివరాలను సేకరించారు. ప్రత్యర్థులకు సంబంధించి ఓట్ల తొలగింపునకు ప్రధాన రాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఇందులో భాగంగా వేర్వేరు ప్రాంతాల్లో ఓటరుగా ఉంటున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. అధికార పార్టీ తమ ఓటర్లను తొలగించకుండా ఉండేందుకు టిడిపి, జనసేన పార్టీలు ఇప్పటికే స్థానికంగా తమపార్టీల నాయకులను అప్రమత్తం చేసింది. తొలగించినట్టు ఏ మాత్రం అనుమానం వచ్చినా, సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల వద్ద ఫిర్యాదులు దాఖలు చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు మండల స్థాయి నాయకులకు సూచించారు.

2019 ఎన్నికల ముందు టిడిపి ప్రభుత్వంలో తొలగించిన ఓటర్లని తిరిగి జాబితాల్లోకి చేర్చేందుకు వైసిపి నాయకులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి వివరాలను అధికారులకు అందిస్తున్నారు. భారత ఎన్నికల కమిషన్ నిర్ణయం ప్రకారం బుధవారం జిల్లాలో డ్రాఫ్టు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 17,20,572 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 8,35,788, మహిళలు 8,84,549 కాగా థర్డ్ జెండర్ 235 మంది ఉన్నారు. వీరు కాక ఎన్ఆర్ఐ ఓటర్లు 815 మంది, సర్వీసు ఓటర్ల 1835 మంది ఉన్నారని జిల్లా కలెక్టర్

2లో



ధర్నా చేస్తున్న రైతులు

కల్తీ విత్తన బాధిత రైతుల ధర్నా

- నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన
- శాస్త్రవేత్తలు, కంపెనీ వారిని పిలిపిస్తామని అధికారుల హామీ

ప్రజాశక్తి-క్రోసూరు

కల్తీ విత్తనాల వల్ల రూ.కోటి వరకు పంట నష్టపోయిన తమకు పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన క్రోసూరులోని సహకార సొసైటీ, వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు మాట్లాడుతూ అన్నపూర్ణ సీడ్స్ కంపెనీకి చెందిన నంద్యాల బిపిటి 5204 వరి రకం నకిలీ విత్తనాలను రైతులు సాగు చేయగా కంకి రాలేదని, పెరికపాడులో ఎన్‌డిఆర్ఎల్-7 రకం వరిని 400 ఎకరాల్లో సాగు చేయగా వారూ దెబ్బతిన్నారని తెలిపారు. దీనిపై శాస్త్రవేత్తలను పిలిపించి రైతులకు న్యాయం చేయాల్సిన వ్యవసాయ శాఖ ఏం చర్యలు తీసుకుందని ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటేగాని వాటి వల్ల రైతులకు అందుతున్న మేలేమైనా ఉందా?

2లో

తాడేపల్లిలో బాలోత్సవం కార్యాలయం

ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రారంభం - పిల్లల్లో సామాజిక చైతన్యం పెంచాలని ఆకాంక్ష 8 లో

11 నుండి ఎఎన్‌యులో 'రెవెన్యూ' క్రీడలు

ఏర్పాట్లపై అధికారులతో గుంటూరు జిల్లా కలెక్టర్ సమీక్ష 5లో



సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

12న ఉద్యోగినుల సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 12వ తేదీన పాతగుంటూరు, సిఐటియు కార్యాలయంలో జరిగే మహిళా ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ పిలుపునిచ్చారు. ఈ మేరకు సదస్సు పోస్టర్లను సిఐటియు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దీప్తి మనోజ మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులపై దాడులు, వివక్షతపై ఈ సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.మనోరంజని, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, యూటిఎఫ్

2లో

పాలు పోయలేదని తాగునీరు బంద్

ఈపూరు మండలం గుండెపల్లిలో వాటర్ ప్లాంట్‌కు వైసిపి నాయకుల తాళం



తాళం వేసి ఉన్న వాటర్ ప్లాంట్

ప్రజాశక్తి - ఈపూరు

అమూల్ కేంద్రానికి పాలు పోయలేదనే కారణంతో పాడి రైతులకు తాగు నీరు దక్కకుండా వాటర్ ప్లాంట్‌కు వైసిపి నాయకులు తాళాలేశారు. మండలంలోని గుండెపల్లిలో మంగళవారం చోటుచేసుకున్న ఘటనపై స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామంలో చెప్పుకోదగ్గ స్థాయిలో పాడి గేదెలున్నాయి. పాడి రైతులంతా రాజకీయాలతో నిమిత్తం లేకుండా మొదటి నుండి సంగం డెయిరీ పాల కేంద్రంలో పాలు పోస్తున్నారు. ఇటీవల సంగం డెయిరీ ఈ గ్రామంలో రూ.30 లక్షలతో తారు రోడ్డు సైతం వేయించింది. ఈ క్రమంలో జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా అధికారులు రెండు వారాల కిందట గుండెపల్లిలో అమూల్ పాల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా రోజుకు (ఉదయం సాయంత్రం) 80 లీటర్ల పాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ప్రస్తుతం 40 లీటర్ల వరకే వస్తున్నాయి. పాలను అమూల్ కేంద్రానికే పోయాలని పాడి రైతులకు అమూల్ కేంద్రం నిర్వాహకులు పలుమార్లు చెప్పి ఒత్తిడి చేశారు. అయినా వివిధ కారణాలతోపాటు మొదటి నుండి ఉన్న అలవాటు ప్రకారం ఎక్కువ మంది పాడిరైతులు సంగం డెయిరీ కేంద్రంలోనే పాలు పోస్తున్నారు. మరోవైపు గ్రామంలో తాగునీటి అవసరాల కోసం వాటర్ ప్లాంట్‌ను ఐటిసి 2015లో ఏర్పాటు చేసింది. గ్రామానికి చెందిన వారే 30 మంది కమిటీగా ఏర్పడి ఐటిసి తరుపున ఈ ప్లాంట్‌ను నిర్వహిస్తూ ఉంటారు.

2లో

పకడ్బందీగా సిఎం పర్యటన ఏర్పాట్లు

7లో


సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఆర్మీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు మిర్చియార్డు ఆవరణలో ఈనెల 13న జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌పై మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ఆర్మీ రిక్రూటింగ్ అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, స్టెప్ సీఈవో

2లో



ఎస్టీల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు 5 లో



మాట్లాడుతున్న సివిల్ న్యాయ మూర్తి మురళీ గంగాధరావు

యువత భవిష్యత్‌ను నిర్ణయించుకోవాలి

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

యువత భవిష్యత్‌ను నిర్ణయించు కోవాలని పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్డు న్యాయమూర్తి మురళీ గంగాధర్‌రావు అన్నారు. పట్టణంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ప్రిన్సిపాల్ ఆవుల జనార్ధన్ అధ్యక్షత వహించారు. యువత భవిత కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి మురళి గంగాధర్‌రావు హాజరయ్యారు. ముందుగా సివిల్ జడ్జ్ మురళి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో వారి భవిష్యత్తును నిర్ణయించు కోవాలి తప్ప,, చెడు వ్యసనాలకు అలవాటు పడి, వాటికి బానిస కాకుండా జాగ్రత్త వహించాలని, సమాజ ంలో మత్తు పదార్థాలు మధకద్రవ్యాలకు దూరంగా ఉండి, కాలేజీలో ర్యాగింగ్ వంటి కార్య కర్తలకు పాల్పడకుండా, మిగతా విద్యార్థులతో స్నేహభావాన్ని పెంపొందిం చుకోవాలన్నారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటూ ముందుకు సాగాలని, అలాంటప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. మనం ఒక స్థాయికి వచ్చినప్పుడు నలుగురులో మంచి గుర్తింపు వస్తుందని, అలాగే మనకోసం తల్లిదండ్రులు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సభ్యతగా మెలుగుతామని, ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బసవయ్యను సత్కరిస్తున్న శతజయంతి ఉత్సవ కమిటీ

రంగస్థల కళాకారుడు బసవయ్యకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో స్థానిక పెమ్మసాని థియేటర్‌లో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎన్టీఆర్ నటించిన మల్లీశ్వరి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. ఎన్టీఆర్ అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి చిత్ర ప్రదర్శనకు విశేషాదరణ లభించింది. అలాగే కళాకారుల సత్కారాల పండుగలో భాగంగా పట్టణానికి చెందిన రంగస్థల కళాకారుడు అడుసుమల్లి కనక బసవయ్యను ఉత్సవ కమిటీ సత్కరించింది. కార్యక్రమంలో జె.మదన్‌మోహన్, కె.భాస్కరరావు, మండూరి పున్నయ్య, జి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, పి.పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, ఎం.రాఘవరావు, జి.ప్రసాద్, వి.సుబాష్ చంద్రబోస్ పాల్గొన్నారు..

12న ఉద్యోగినుల సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణకుమారి, డిప్యూటీ కలెక్టర్ ఎస్.విజయలక్ష్మి, ఎఎన్‌యు అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.నాగలక్ష్మి, ఎల్‌ఐసి మహిళా ఉద్యోగుల కో-కన్వీనర్ ఉషాబాల, తదితరులు ఈ సదస్సులో పాల్గొంటారన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి, నాయకులు ఎస్.కె.బాజీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, నాయకులు బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి గుంటూరు పర్యటన సందర్భంగా సభా స్థలి, పర్యటన ప్రాంతాల్లో నగరపాలక సంస్థ నుండి చేపట్టాల్సిన పనులు వేగంగా పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనరు కీర్తి చేకూరి ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను అదేశించారు. మంగళవారం కమిషనరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు పారిశు ధ్య పనులు, విజ్ఞాన మందిరంలో సభావేదిక పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి విజ్ఞాన మందిరం వరకు రోడ్లకు ఇరువైపులా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. విజ్ఞాన మందిరం ఆడిటోరియంలో లైటింగ్, పెయింటింగ్ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను, చుట్టుపక్కల అనధికార హోర్డింగ్స్, బోర్డు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, రోడ్ల మధ్యలో మొక్కల ట్రిమ్మింగ్ చేయాలని ఏడిహెచ్‌ని ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కష్ణయ్య, ఈ.ఈ. కోటేశ్వరరావు, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తన బాధిత రైతుల ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. కల్తీ విత్తనాలకు రైతులకు రూ.కోటి నష్టం వాటిల్లినా పరిహారం అందుతుందనే భరోసా వారికి లేకుండా పోయిందని, కంపెనీలపై చర్యలకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. ఈ ఉదాశీనత వల్లే రైతులు తరచూ మోసపోతున్నారన్నారు. కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడుతూ వరి దెబ్బతినడంపై సొసైటీలో రైతులు నెల కిందట సమాచారం ఇచ్చారని, వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లారని, అయినా స్పందన లేదని విమర్శించారు. పైరును పరిశీలించడానికి రైతులను పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం దారుణమన్నారు.

కొద్దిసేపు ధర్నా అనంతరం రైతులు, నాయకులతో అధికారులు చర్చించారు. శాస్త్రవేత్తలు, కంపెనీ ప్రతినిధులను బుధవారం పిలిపించి పొలాలను పరిశీలింపజేస్తామని మండల వ్యవసాయాధికారి, సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శి హామీనిచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. ధర్నాలో నాయకులు ఎ.ఆంజనేయులు, సిహెచ్.యేసయ్య, రామారావు, యు.వీరాంజనేయులు, బి.శ్రీనివాసరావు, ఎన్.వెంకయ్య, ఎస్‌కె కాసిం, జి.నరసింహారెడ్డి, బాధిత రైతులు పాల్గొన్నారు.

పాలు పోయలేదని తాగునీరు బంద్

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా అమూల్ కేంద్రంలో పాలు పోయడం లేదనే కారణంతో పాడి రైతులకు నీరు దక్కకుండా చేద్దామని భావించిన వైసిపి నాయకులు, అమూల్ కేంద్రం నిర్వాహకులు మంగళవారం ఉదయం వాటర్ ప్లాంట్‌కు తాళం వేశారని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఇక్కడి వారంతా తాగునీటి కోసం నాలుగు కిలోమీటర్ల దూరంలోని బొగ్గరం గ్రామానికి వాహనాలపై వెళ్లి అక్కడ ప్లాంట్‌లో నీరు కొనుక్కొచ్చుకుంటున్నారు. ప్లాంట్‌కు తాళం వేసిన విషయంపై ఎంపిడిఒకు, పోలీసులకు సమాచారం ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని ఇక్కడివారంటున్నారు. ప్లాంట్‌కు తాళం వేశారనే విషయం తెలిసి ఐటిసి సంస్థ నుండి సూపర్‌వైజర్ గ్రామానికి వచ్చారు. ప్లాంట్ నిర్వహణ కమిటీ సభ్యులతో మాట్లాడ్డానికి ప్రయత్నించినా వారిలో ఇద్దరే రావడంతో తర్వాత మాట్లాడతామని వెనుదిరిగారు. అయితే ప్లాంట్‌కు తాళం వేయడానికి కారణం మరో ఉందని వైసిపి నాయకులంటున్నారు. ఈ ప్లాంట్‌ను వేలం ద్వారా 2016 నుండి టిడిపికి చెందిన వారే నిర్వహిస్తున్నారని, అందుకని తాళం వేశామని చెబుతున్నారు. కాగా అముల్ డెయిరీకి పాలు పోయాలని డ్వాక్రా మహిళలను బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఆర్మీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

వెంకటనారాయణ, అసిస్టెంట్ రిక్రూటింగ్ ఆఫీసర్ రిషికేష్ సింగ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్టెప్ సిఇఒ వెంకటనారాయణ మాట్లాడుతూ ఆర్మీ రిక్రూట్మెంట్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌కు గుంటూరు జిల్లాతోపాటు బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, శ్రీ పొట్టిశ్రీరాములు, నెల్లూరు, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి దాదాపు 2,600 మంది అభ్యర్థులు హాజరవుతురన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులేమీ లేకుండా, పరీక్షలు సజావుగా జరిగేలా జిల్లా అధికారులందరూ సమన్వయంతో పూర్తి సహకారం అందించాలన్నారు. మార్కెట్ యార్డులో 9 ఓపెన్ షెడ్లను మార్కెటింగ్ శాఖాధికారులు శుభ్రం చేసి, పూర్తిగా సిద్ధం చేయాల్సి ఉందన్నారు. పారిశుధ్యం, డస్ట్ బిన్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య కార్మికుల నియామకం, తాగునీరును జిఎంసి అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు థర్మల్ స్కానింగ్, మెడికల్ క్యాంప్, అంబులెన్స్ ఏర్పాటుకు వైద్యారోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ యార్డు వెలుపల క్రౌడ్ కంట్రోల్, సీసీ టీవీలు ఏర్పాటు, పర్యవేక్షణకు పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్, అనౌన్స్‌మెంట్, కుర్చీలు, టెంట్లు, ఇతర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, డిఇఒ శైలజ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమయాఖాన్, డిటిసి షేక్ కరీమ్, జిఎంసి అదనపు కమిషనర్ పి.రోజా, మార్కెటింగ్ శాఖ ఏడీ రాజబాబు పాల్గొన్నారు.

ఓటర్లపై పార్టీల కుస్తీ

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా అమూల్ కేంద్రంలో పాలు పోయడం లేదనే కారణంతో పాడి రైతులకు నీరు దక్కకుండా చేద్దామని భావించిన వైసిపి నాయకులు, అమూల్ కేంద్రం నిర్వాహకులు మంగళవారం ఉదయం వాటర్ ప్లాంట్‌కు తాళం వేశారని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఇక్కడి వారంతా తాగునీటి కోసం నాలుగు కిలోమీటర్ల దూరంలోని బొగ్గరం గ్రామానికి వాహనాలపై వెళ్లి అక్కడ ప్లాంట్‌లో నీరు కొనుక్కొచ్చుకుంటున్నారు. ప్లాంట్‌కు తాళం వేసిన విషయంపై ఎంపిడిఒకు, పోలీసులకు సమాచారం ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని ఇక్కడివారంటున్నారు. ప్లాంట్‌కు తాళం వేశారనే విషయం తెలిసి ఐటిసి సంస్థ నుండి సూపర్‌వైజర్ గ్రామానికి వచ్చారు. ప్లాంట్ నిర్వహణ కమిటీ సభ్యులతో మాట్లాడ్డానికి ప్రయత్నించినా వారిలో ఇద్దరే రావడంతో తర్వాత మాట్లాడతామని వెనుదిరిగారు. అయితే ప్లాంట్‌కు తాళం వేయడానికి కారణం మరో ఉందని వైసిపి నాయకులంటున్నారు. ఈ ప్లాంట్‌ను వేలం ద్వారా 2016 నుండి టిడిపికి చెందిన వారే నిర్వహిస్తున్నారని, అందుకని తాళం వేశామని చెబుతున్నారు. కాగా అముల్ డెయిరీకి పాలు పోయాలని డ్వాక్రా మహిళలను బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



పుస్తకావిష్కరణలో లక్ష్మీనారాయణ

కథా స్రవంతి పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో ఈ తరం కోసం 'కథా స్రవంతి' పుస్తకావిష్కరణ సభ మంగళవారం స్థానిక అరసం కార్యాలయంలో జరిగింది. కనపర్తి బెన్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అరసం జాతీయ నాయకులు పెనుగొండ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక జీవితాన్ని కళాత్మకంగా రూపొందించిన పుస్తకమే కథా స్రవంతి అన్నారు. సాహితీవేత్తలు ఈ పుస్తకాన్ని చదవాలన్నారు. అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో హెచ్చు సంఖ్యలో కథా సంపుటిలను ప్రచురించినట్లు చెప్పారు. సాంస్కృతిక పునర్వికాసం ఆవశ్యకతను వివరంచారు. కార్యక్రమంలో అరసం జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు, రచయిత కొమ్మాలపాటి శరత్‌చంద్ర, మల్లేశ్వరరావు, బివి రావ్, ఆర్.రమేష్,జి.కేశవరావు, బి.కృష్ణ పాల్గొన్నారు.

పొక్లెయిన్‌ను ఢీకొట్టిన కారు

నలుగురికి తీవ్రగాయాలు - ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - నాదెండ్ల

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గణపవరం జాతీయ రహదారిపై సిఆర్ కాలేజ్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం కోల్‌కత్తా- చెన్నై జాతీయ రహదారిపై జంగిల్ పనులు నిర్వహిస్తుండగా పొక్లెయిన్‌ను ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. కావలి పట్టణానికి చెందిన ఎం.రాజ్యలక్ష్మి తన కుటుంబ సభ్యులతో కలిసి వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. డ్రైవర్ ప్రసాదు, బాబురావు రాజమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి వీరినిహైవే పెట్రోలింగ్ వాహనంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాజ్యలక్ష్మి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం



గంజాయి విక్రేతలు అరెస్ట్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను త్రీటౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. డిఎస్పీ కె.స్రవంతిరాయ్ వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణంలోని పినపాడుకు చెందిన ఆదిన నాగరాజు, వీరేపల్లి ఆది వాసు, చీరాల మండలం ఈపూరుపాలెం గ్రామానికి చెందిన అన్నారెడ్డి మణి ముగ్గురూ కుమ్మక్కై గంజాయి విక్రయిస్తున్నారు. నాగరాజు, ఆదివాసు ఇరువురూ మణి వద్ద గంజాయి కొనుగోలు చేసి, పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిధిలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుంటారు. ఇదే క్రమంలో రైల్వే స్టేషన్ వద్ద విక్రయిస్తున్న సమాచారం తో పోలీసులు దాడి చేసి మంగళవారం నాగ రాజు, ఆదిరాజులను అదుపులోకి తీసుకుని, వారి ద్వారా మణిని కూడా తహశీల్దార్ కె.రవి బాబు సమక్షంలో అరెస్ట్ చేశారు. వారి నుంచి 1350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. సిఐ యు.శ్రీనివాసులు ఎస్ఐలు కల గయ్య, విజయ కుమార్, సిబ్బంది సిహెచ్ శ్రీని వాసరావు, రంజిత్, ఎస్‌కె ఎండి షరీఫ్, మహిళా పోలీస్ సుధారాణిని డిఎస్పీ అభినందించారు.





20 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి - అచ్చంపేట

మండల పరిధిలోని సంద్ర తండా సమీపంలోని కృష్ణా నది ఒడ్డున ఉన్న సారా బట్టిని అచ్చంపేట ఎస్సై కె. రవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ధ్వంసం చేశారు. విలేకరులతో ఎస్సై మాట్లాడుతూ సంద్ర తండా కు చెందిన ముగ్గురు మహిళలు భూక్య అమలాబాయి, కమలాబాయి, బాణావత్ లక్ష్మిలు నాటు సారా తయారు చేస్తున్నట్లు మహిళా పోలీసుల ద్వారా తమకు సమాచారం అందినట్లు చెప్పారు. సారాబట్టిపై దాడి చేసి 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడులలో హెడ్ కానిస్టేబుల్ అమరకృష్ణ, సిబ్బంది రవి, రాజు, సురేష్ పాల్గొన్నారు



తనిఖీల్లో ఏడీఏ వెంకటరావ్ ఏవో ప్రేమ్‌సాగర్

రూ.3 లక్షల పురుగు మందుల సీజ్

ప్రజాశక్తి-తెనాలి

పురుగుమందుల విక్రయించే షాపుల్లో వ్యవసాయాధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు కె.వెంకటరావ్ ఆధ్వర్యంలో రికార్డులను, స్టాకు వివరాలు, రికార్డుల ప్రకారం పురుగు మందుల నిల్వ లెక్కలను పరిశీలించారు. స్థానిక విజయదుర్గా ట్రేడర్స్‌లో రికార్డులకు మందుల నిల్వకు వ్యత్యాసాన్ని, వ్యాపార నిర్వహణకు అవసరమైన ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకపోవటాన్ని గుర్తించారు. రూ.3.05 లక్షల పురుగు మందులను సీజ్ చేసి, తరుపరి ఉత్తర్వులిచ్చే వరకూ వాటిని విక్రయించరాదని తెలిపారు. తనిఖీల్లో మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్, ఎఇఒ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

పెదకొండూరులో వరుస చోరీలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని పెద కొండూరు గ్రామంలో సోమవారం రాత్రి ఐటి ఉద్యోగి ఇంట్లో లాబ్ టాప్ దొంగతనం జరిగినది. బెంగళూరుకు చెందిన ఒక ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగి వెలవెల శ్రీకాంత్ రాత్రి పొద్దుపోయే వరకు లాబ్ టాప్ పై పనిచేసి గాఢ నిద్రకు ఉపక్రమించాడు. మేడపై అంతస్తు హాలులో నిద్రిస్తుండగా ఈ దొంగతనం జరిగినట్లు పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. అక్టోబర్ 18 వ తేదీ రాత్రి అదే గ్రామానికి చెందిన మొలబండి కనక సుందరరావు ఇంట్లో కూడా దొంగలు ఒక లాప్‌టాప్, వెండి సామాన్లు దొంగిలించారు. గ్రామంలో కోళ్లు తరచుగా దొంగతనాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	41, 754
మిర్చి ఎగుమతి	:	42, 433
మిర్చి నిల్వ	:	11, 889

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 28,500
నెం.5	17,500 - 27,000
273	19,500 - 26,000
341	10,000 - 75,000
4884	19,500 - 22,200
నాన్ ఎసి	
తేజ	9,500 - 26,500
బడిగి	7,000 - 27,700
దేవనూరు డీలక్స్	26,500 - 26,500
తాలుకాయలు	4,500 - 13,500
ఎసి	
334	15,000 - 27,500
నెం.5	14,500 - 25,500
341	21,000 - 27,000
4884	19,800 - 21,000
తేజ	10,500 - 23,500
బడిగి	23,000 - 28,000
దేవనూరు డీలక్స్	22,000 - 27,000
తాలుకాయలు	4,000 - 12,500



కోడెలకు శివప్రసాద్‌కు టిడిపి నివాళి

ప్రజాశక్తి-నరసరావుపేట

రాష్ట్రంలో టిడిపి గెలుపు చారిత్రక అవసరమని రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు ప్రతి కార్యకర్త ఇప్పటి నుండే సైనికుడిలా పని చేయాలని టిడిపి నియోజకవర్గ బాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి కార్యకర్తల,రియల్ టైం స్టాటజీ విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పల్నాడు జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి కొట్టా కిరణ్ అధ్యక్షత వహించారు. చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి టిడిపి ద్వారానే సాధ్యమని టిడిపిని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు వైసిపిని ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అరాచక పాలన, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గ్రామాలలో,వార్డులలో కార్యకర్తలు సమయం కేటాయించాలని సూచించారు. నియోజకవర్గంలో టిడ్కో ఇళు ,,ఇసుక,మద్యం,రేషన్,మట్టి మత్తు పదార్థాల కుంభకోణాల పై పోరాటం చేసేలా వ్యూహరచన చేశామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కను సన్నల్లో వైసిపి నాయకులు,అవినీతి అక్రమ వ్యాపారాలకు తెర లేపారని ఆరోపించారు.



వరిలో ఆకు చుట్టూ పురుగు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండలంలోని ముప్పాళ్ళ, పలుదేవర్లపాడు గ్రామాల్లో పత్తి, వరి పొలాలను పల్నాడు జిల్లా రైతు శిక్షణా కేంద్ర వ్యవసాయ ఉపసంచాలకులు శివకుమారి మంగళవారం సందర్శించారు. అనంతరం ముప్పాళ్ల రైతు భరోసా కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. శివకుమారి మాట్లాడుతూ వరిలో ఆకు చుట్టూ పురుగు ఎక్కువగా కనిపిస్తోందని, దాని నివారణకు లేత పైరులో వేప నూనెను పిచికారి చేయాలని సూచించారు. పంట చిరుపొట్ట, బిరుపొట్ట దశలో ఉంటే ఎసిఫేట్ 400 గ్రాములు లేదా ఫిప్రోనిల్ ఎనభై శాతం డబ్ల్యూజి 25 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. పత్తి తీసి మొక్కజొన్న వేసే రైతులు దుక్కిలో సింగల్ సూపర్ ఫాస్ఫేట్ 4 బస్తాలు, అరకట్ట పొటాష్ వేసుకోవాలన్నారు. అలానే పంటకాలం మొత్తంలో యూరియా 5 బస్తాలు మించకుండా 3 దఫాలుగా చెండు వచ్చేవరకు వేసుకోవాలని సూచించారు. ఈ విధంగా ఎరువులు వేస్తే కనుక కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వినియోగించే అవసరం ఉండదన్నారు. భాస్వరం వాడితే సూక్ష్మపోషక లోపాలు కనిపిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో రైతు శిక్షణా కేంద్రం ఏఈవో షేక్ కరిముున్ , మండల వ్యవసాయ అధికారిణి ఎం.అరుణ, విఏఏ కె.పావని, శైలజ, బాజి, సుభాని పాల్గొన్నారు.



కొప్పునూరులో నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-విజయపురిసౌత్

కొప్పునూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని నాడు-నేడు పనులను మాచర్ల ఎంపిడిఓ సురేష్ విజయకుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయంలో ఆయుష్మాన్ భారత్ పై సిబ్బందికి, వాలంటీర్స్‌కు సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, పలు సూచనలు జారీ చేశారు. సంబంధిత అధికారులు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కషి చేయాలన్నారు. ఆయనవెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఐ.శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పలువురు ఉన్నారు.

'సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం'

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

సేవ చేయటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చింతలపూడి చారిట్రుల్ ట్రస్టు ఛైర్మన్ చింతలపూడి శ్రీనివాసరావు అన్నారు. మండంలంలోని వీరాపురం గ్రామంలో మంగళవారం హలో నేస్తం (మూడవ రోజు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంట నష్టం వాటిల్లిన బాధిత రైతుల కుటుంబాలకు ఆరువేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామన్నారు. వీరాపురం లో 60 మంది రైతులకు చెక్కులను ఇచ్చి నట్లు చింతలపూడి చెప్పారు. అనంతరం మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామంలోని 30 మంది బాధిత రైతు సోదరులకు చింతలపూడి చిరు సాయాన్ని అందిం చారు. కార్యక్రమంలో డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, పర్వతనేని రామారావు, గోగినేని సారథి తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాల నియంత్రణకు సమగ్ర చర్యలు

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

పల్నాడు జిల్లాలో మాతా శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని స్పందన హాల్ లో పల్నాడు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాతా శిశు మరణాల నివారణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గత నాలుగు నెలలుగా పల్నాడు జిల్లాలో జరి గిన ఐదు మరణాలపై కలెక్టర్ విచారణ నిర్వహించారు. మరణాలకు గల కారణాలపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, బాధిత కుటుంబాల వారితో మాట్లాడారు. మహిళలు గర్భవతులుగా ఉన్న ప్పుడే వైద్యాధికారులు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కొత్తగా పెళ్లి చేసుకున్న దంపతులకు వివాహ బంధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రసవిస్తూ తల్లి, జన్మించిన శిశువు మరణించరాదని వైద్య అధికారు లను ఆదేశించారు. గతంలో జరిగిన ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణిలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసు కోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టరు శోభారాణి, డిసి హెచ్ఎస్‌డాక్టరు రంగారావు, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ జి. చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

క్వారీ ఓనర్స్ అసోసియేషన్ రూ.5.50 లక్షల విరాళం



కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న అసోసియేషన్

పల్నాడు జిల్లా : జిల్లా అభివృద్ధికి నడికుడి క్వారీ ఓనర్స్, పిడుగురాళ్ల క్వారీ ఓనర్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 5.50 లక్షల విరాళం చెక్కును మంగళవారం జిల్లా కలెక్టర్ శివ శంకర్‌కు అందజేశారు.అలాగే, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలకు మరో రూ.75 వేల విరాళం కూడా అందజేశారు. విరాళం అందజేసిన అసోసియేషన్ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నూత నంగా ఏర్పడ్డ పల్నాడు జిల్లా అభివృద్ధికి తమ వంతు భాగస్వామ్యంగా విరా ళమిచ్చినట్టు చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కె.సాంబయ్య, రమేష్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, గఫార్, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎం. శ్రీనివాసరావు, కాశయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రచారానికి...

పల్నాడు జిల్లా : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి ఎన్ జిఒ సంస్థలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ శివశంకర్ కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం 'థింక్ రోడ్డు సేఫ్టీ' పోస్టర్‌ను ఆవిష్కరించారు. రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, నివారణ కోసం రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ అవ సరమని సూచించారు. ముఖ్యం గా రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్, ట్రైనింగ్ కు శిక్షణ సంస్థలు నెలకొల్పేందుకు ఎన్‌జిఒలు ముందుకు రావాలన్నారు. రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఓ సంస్థ ప్రతినిధి ఆర్ కె.దుర్గ పద్మజ మాట్లాడుతూ, రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్, రీసెర్చ్ సెంటర్లను నెలకొలిపి, ఎస్సి, ఎస్టి యువ కులకు ఉచితంగా ఎల్ఎంవి, ట్రాన్స్‌పోర్టు వాహనాలకు శిక్షణ ఇచ్చే అవ కాశం ఉం టుందన్నారు. డి.ఆర్.ఓ, ఎన్జిఓ సభ్యులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అంజిరెడ్డి హాస్పిటల్‌లో తొలి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ

ప్రజాశక్తి - నరసరావుపేట



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, పక్కన డాక్టర్ లోకిరెడ్డి, పాప తల్లిదండ్రులు

పల్నాడు జిల్లాలో తొలి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని అంజిరెడ్డి హాస్పిటల్‌లో చిన్నారికి గత నెలలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ ఆసుపత్రిలో ఆ చిన్నారికి వినికిడి యంత్రాన్ని మంగళవారం అమర్చారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.14 లక్షల అత్యంత ఖరీదైన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయడం ప్రభుత్వ పనితీరుకి నిదర్శనమన్నారు. అనంతరం హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కార్డియాలజి విభాగాన్ని ఆయన ప్రారంభించారు. అంజిరెడ్డి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అత్యంత అధునాతన సౌకర్యాలతో కార్డి యాలజి విభాగం ఏర్పాటు చేసి నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా గుండె జబ్బులతో బాధపడేవారికి యాం జియో గ్రామ్, యాం జియో ప్లాస్టి మొదలగు వైద్య సేవలను పూర్తి స్థాయిలో అందజేయడం జరుగుతుందన్నారు. తమ హాస్పిటల్‌లో అన్ని వైద్య విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు ఉన్నారని అన్ని వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్



ప్రగతి సిబిఎస్ఈ పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవం

క్రీడలు విద్యార్థులకు ఎంతగానో దోహద పడతాయని ప్రగతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ మక్కెన అచ్చ య్య అన్నారు. స్థానిక ప్రగతి సిబిఎస్ఈ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సభలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. అచ్చయ్య మాట్లాడుతూ ఈ నెల14న బాలల దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతా యని, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. గెలు పోటములను సమానంగా తీసుకోవాలని కోరారు. క్రీడల్లో విజయాలు సాధించడం వల్ల వచ్చే సర్టిఫికెట్స్ భవిష్యత్తులో మంచి విద్యా లయాల్లో సీట్లు సాధించడానికి, ఉద్యోగాలు పొందేందుకు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు వారికి ఇష్ట మైన క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు వేసుకోవాలని సూచించారు. ముందుగా క్రీడాకారులు మార్చి ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాభివందనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, కార్యదర్శి ఎం. పద్మజ, ప్రిన్సిపల్ షేక్ మస్తాన్‌వలి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

మదర్ థెరిస్సా మల్టీ స్పెషాలిటిలో చిన్నారికి అరుదైన ఆపరేషన్

ప్రజాశక్తి - నరసరావుపేట



చిన్నారికి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న వైద్య బృందం, తల్లిదండ్రులు

తల్లి చేతిలో నుండి ప్రమాదవశాత్తు జారిపడ్డ ఏడాది కూడా నిండని చిన్నారి తలకు దెబ్బ తగిలి రక్తం గడ్డ కట్టడంతో ఆ చిన్నారికి నరసరావుపేటలోని మదర్ థెరిస్సా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈ నెల 3న ఆపరేషన్ సమర్థవంతంగా నిర్వహించారు. ఆ బాలుడి మొదటి జన్మదిన వేడుకలు హాస్పిటల్‌లో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత ప్రముఖ అనస్తీయాలజీ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఈపూరు మండలం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు కుమారుడు భార్గవ్ రామ్‌ను తన తల్లి స్నానం చేయించేందుకు తీసుకెళ్తుండగా జారి పడటంతో అతని తలకు దెబ్బ తగిలింది. వెంటనే తమ హాస్పిటల్ కి తీసుకువచ్చారు. ప్రముఖ మెదడు, వెన్నుపూస శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ టి శ్రీకాంత్ వైద్య బృందం ఆధ్వర్యంలో బాలుడి ఆరోగ్య పరిస్థితిపై పరీక్షలు నిర్వహించారు. తలలో దెబ్బ తగిలిన భాగంలో గడ్డకట్టిన రక్తాన్ని తొలగించి నాలుగు గంటల పాటు శ్రమించి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ఇటువంటి అరుదైన ఆపరేషన్ విజయవంతంగా తమ హాస్పిటల్ లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు. మొదటి పుట్టినరోజు వేడుక చేసుకోక ముందే హాస్పిటల్ ఉన్నాడని బాలుడి తల్లిదండ్రులు బాధపడుతున్న క్రమంలో తమ వైద్యశాలలోనే అతని మొదటి జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు, డాక్టర్ టి శ్రీకాంత్, చిన్నపిల్లల వైద్యు నిపుణులు జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కూకట్ల బ్రహ్మయ్య,ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ నాగ శ్రీవిద్య లకు బాలుడి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి
గుంటూరు 5
బుధవారం 9 నవంబర్ 2022

11 నుండి ఎఎన్‌యులో 'రెవెన్యూ' క్రీడలు

ఏర్పాట్లపై అధికారులతో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నవంబర్ 11 నుండి 13 వరకు ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో నిర్వహిస్తున్న 6వ ఏపి స్టేట్ రెవెన్యూ క్రీడలు, కల్చరల్ మీట్ కార్యక్రమం సజావుగా కొనసాగేలా జిల్లా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం కలక్టరేట్‌లో క్రీడలు, కల్చరల్ మీట్‌పై జిల్లా అధికారులు, రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఈ క్రీడలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి దాదాపు 1500 మంది క్రీడాకారులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్‌యులో క్రీడలు జరిగే ప్రాంగణం వద్ద, క్రీడాకారులు బస చేసే వసతి గృహాల వద్ద మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని, శానిటేషన్, తాత్కాలిక మరుగుదోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంటిఎంసి అధికారులకు సూచించారు. క్రీడలు జరిగే ప్రదేశాలల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లతో పాటు వైద్యులతో, అవసరమైన మందులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వేడుకల ప్రారంభోత్సవానికి, ముగింపు కార్యక్రమానికి మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారులు హాజరు అవుతున్నందున రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయం చేసుకొని విధులు కేటాయించిన శాఖల అధికారులు కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ చేబ్రోలు కృష్ణమూర్తి, ఆర్‌డిఓ ప్రభాకర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత, సాయిశ్రీ, డిఇఓ శైలజ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుమయాఖాన్, డిటిసి షేక్ ఖరీమ్, ఎంటింఎంసి కమీషనర్ శారదా గుంటూరు జిల్లా ఏ.పిఆర్‌ఎస్‌ఏ అధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బిపిఇడికి వ్యాయామోపాధ్యాయుల నుండి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

వ్యాయామోపాధ్యాయులకు 2022-23, 2023-24 సంవత్సరాలకుగాను ఇన్‌సర్వీసు కోటాలో బిపిఇడి చేయటానికి అంగీకారం ఉన్న వ్యాయామోపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ, జెడ్పీ మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసు కోవచ్చన్నారు. దరఖాస్తు చేసు కోవటానికి మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండాలన్నారు. ఒక సంవత్సరంలోపు ఉద్యోగ విరమణ చేయనున్న వ్యాయామోపాధ్యాయులు అనర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారంను deognt.blogspot.com లో ఉంచినట్లు తెలిపారు.

23వ రోజుకు రాజధాని పారిశుధ్య కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - తుళ్లూరు


తుళ్లూరులో ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పని భద్రత కల్పించాలని రాజధాని 29 గ్రామాల ప్రజలు పారిశుధ్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆదోళన చేపట్టారు. కార్మికుల ఆందోళనలు నేటికి 23వ రోజుకు చేరుకున్నాయని, అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, అధ్యక్షులు చెరుకూరి సుశీల, కార్యదర్శి రాచూరి వేణు తుళ్లూరులో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.కార్మికులకు జీతాలు చెల్లించకపోతే ఏమి తిని వచ్చి తమ విధులు నిర్వహిస్తారని అన్నారు.తక్షణం పారిశుధ్య కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలు వారి అకౌంట్లో ఒకేసారి జమ చేయాలని వారు కోరారు.సుమిత్ ఏజెన్సీటెండర్ ఈ ఏడాది డిసెంబర్‌తో ముగుస్తుందని, కొత్త టెండర్‌ను పిలిచి కార్మికులకు పని భద్రత కల్పించాలని, ఏ నెలకా నెల జీతాలు, పిఎఫ్ సక్రమంగా చెల్లించాలని వారు కోరారు.రాజధాని పారిశుధ్య కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చి, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగా రూ.15 వేలు జీతం, రూ.6 వేలు మెడికల్ అలవెన్స్ కలిపి రూ.21 వేలు చెల్లించాలని, వారికి పని భద్రత కల్పించాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు చేసే ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

ఎస్టీల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం

తెనాలి , మేడికొండూరు పర్యటనలో రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ రవిబాబు


ఎస్‌టి కాలనీలో పర్యటిస్తున్న కుంబా రవిబాబు, నాయకులు

ప్రజాశక్తి-తెనాలి

గిరిజనుల విద్యావ్యాప్తికే గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, చదువునే ఆయుధంగా మార్చుకోవాలని ఎస్‌టి కమిషన్ చైర్మన్ కుంబా రవిబాబు అన్నారు. మంగళవారం తెనాలి వచ్చిన ఆయన పట్టణంలోని వైకుంఠపురం ఎస్‌టి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనను సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, కమిషనర్ ఎం.జస్వంతరావు, చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం ఆయనను స్వాగతించారు. ఈ సందర్భంగా ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం తరఫున సంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ డి.శంకరరావు ఆయనను కలిసి, బోయ, బెంతు వాల్మీకి సామాజిక వర్గాలను ఎస్‌టి జాబితాలో చేర్చాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నట్లు చైర్మన్ దృష్టికి తెచ్చారు. 2022 లెక్కల ప్రకారం ఎస్‌టి దాదాపు 35 లక్షల మంది ఉన్నారని, కేవలం 6 శాతం రిజర్వేషన్ ఉండగా, అందులో 40లక్షల మంది బోయలను కలపటం వల్ల తీవ్రంగా నష్టపోతామని కమిషన్ దృష్టికి తెచ్చారు. ఏళ్ళ తరబడి కాలువ కట్టలపైనే జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య జీవనాధారమైన పందుల పెంపకానికి అధికారులు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారని, బలవంతంగా పట్టి ఇతర ప్రాంతాలకు తరలించేస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సారధ్యంలో ఎస్‌టి కమిషన్ తొలిసారిగా ఏర్పడిందని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి గిరిజనుల సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. గిరిజనుల్లో విద్యావ్యాప్తికి జగన్ చిత్తశుద్ధితో ఉన్నారని, ఫలితంగానే గిరిజన యూనివర్సిటీ ఏర్పటైందన్నారు. గరిజనులు విద్యావంతులు కావాలని, వారిలో చైతన్యం రావాల్సి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్త పర్యటనలో గుర్తించిన గిరిజనుల సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తెనాలి వచ్చిన ఆయన వెంట పలువురు గిరిజన నాయకులున్నారు.

ప్రజాశక్తి-మేడికొండూరు

భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి 75ఏళ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథక ఫలాలు పొందుకునేందుకు గిరిజనులకు స్వతంత్రం రాని పరిస్థితి ప్రభుత్వ అధికారుల వల్లే జరుగుతుందని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభ రవిబాబు అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో మంగళవారం రాత్రి గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమము జరిగింది.కాలనీ వాసులు పలు సమస్యలను కుంభ రవిబాబు దృష్టికి తీసుకొచ్చారు. గిరిజనులకు ప్రవేశపెడుతున్న పథకాలు పొందలేకపోవడానికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి రూ.లక్షల కోట్లు కేటాయించినప్పటికీ అవి పక్కదారి మల్లాయని విమర్శించారు. అధికారులు కూడా తెలుసుకోని వాటిని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్, ఎస్టి కమిషన్ నెంబర్ మురళి, తుళ్లూరు డిఎస్పి పోతురాజు, సిరిపురం గ్రామ సర్పంచ్ కుంభ త్రివేణి, మండల తాసిల్దార్ జి కరుణ కుమార్, ఎంపీడీవో ఎం శోభారాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మెప్మా ఆర్‌పిలు

మెప్మా ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

పట్టణ పేదరికి నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేస్తున్న ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు సంవత్సరాల కాలపరిమితి, 40 ఏళ్ల వయోపరిమితి నిబంధనలు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం మెప్మా ఆర్‌పిల యూనియన్(సిఐటియు)ఆధ్వర్యంలో మెప్మా పీడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏ శాఖలోని విధంగా మూడేళ్ల కాల పరిమితి, 40 ఏళ్ల వయో పరిమితి నిబంధన, గ్రేడింగ్ విధానం మెప్మాలో అమలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఈ నిబంధనలు రద్దు చేయాలని, లేదంటే ఆదోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం సమస్యలపై మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందచేసి, చర్చించారు. అలాగే కొందరు సిఒల ప్రవర్తన వల్ల ఆర్పీల మనోభావాలు దెబ్బతింటున్నాయని, సిఒలు వ్యవహార శైలి ఇదే విధంగా కొనసాగితే ఆర్పీల నుండి ప్రతిఘటన తప్పదని పీడీకి వివరించారు. ఆయా సమస్యలపై పీడీ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ధర్నాకు యూనియన్ నగర అధ్యక్షులు బి.రమణ అధ్యక్షత వహించగా, జిల్లా అధ్యక్షులు అచ్చమాంబ, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.రమాదేవి, కోశాధికారి యస్.కె.సైదాబీ తదితరులు ప్రసంగించారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు సర్వే

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో నవంబర్ 15 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకూ కుష్టు వ్యాధిని గుర్తించేందుకు జాతీయ కుష్టు నివారణ సంస్థ ఆధ్వర్యంలో సర్వే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం క్యాంపెయిన్ ప్రచార కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, అసిస్టెంట్ కాలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇంటింట సర్వేలో ఆషా, వాలంటీర్లు పాల్గొని కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించాలన్నారు. వారికి చికిత్స అందించి తగిన మందులను పంపిణీ చేయాలని అన్నారు.జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ చుక్కా రత్నమన్ మోహన్, న్యూక్లియస్ మెడికల్ అధికారి డాక్టర్ లక్ష్మానాయక్, పార్మసిస్ట్ మురళి పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు ఎన్‌జి రంగా

ప్రజాశక్తి-గుంటూరు

భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, పార్లమెంటు సభ్యునిగా, రైతునాయకుడిగా సేవలందించిన ఆచార్య ఎన్‌జి.రంగా భావితరాలకు ఆదర్శప్రాయుడని అవగాహన సంస్థ సభ్యులు అన్నారు. మంగళవారం ఎన్‌జి రంగా జయంతి సందర్భంగా అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అవగాహన సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ లాయర్ల ఫోరం కన్వీనర్ ఎ.హరి, హెూమియో వైద్యులు కె.నాగేశ్వరరావు, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

పల్నాడులో మరో ఐదు నగరవనాలు : డిఎఫ్ఓ

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లాలో నగరవనం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డిఎఫ్ఓ) ఎన్. రామచంద్రరావు తెలిపారు. వినుకొండ అటవీ శాఖ కార్యాలయంలో మంగళవారం మాచర్ల, వినుకొండ రేంజ్ అధికారుల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో డిఎఫ్ఓ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుండి తమ ప్రాంతాల్లో నగరవనం ఏర్పాటు చేయాలని వినతులు అందుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతానికి కొండవీడు, కోటప్పకొండ ప్రాంతంలో నగరవనాలు ఉన్నాయన్నారు. జిల్లాలో మరో ఐదు నగరవనాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాచర్ల, దైద, దేవరంపాడు, బొప్పూడికొండ, మాదిపాడుల వద్ద వీటి ఏర్పాటుకు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. ఒక నగరవనం ఏర్పాటుకు రూ. 50 లక్షల నుండి రూ.2 కోట్ల వరకు వెచ్చించడం జరుగుతుందని, అందమైన రోడ్లు, చిల్డ్రన్ పార్క్, ట్రెకింగ్ పాత్, వాకింగ్ ట్రాకులతో పాటు పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండేలా వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. నగరవనాల ఏర్పాటు ద్వారా ఆయా పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగులకు మన సంరక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. జంతు సంపద, అటవీ సంరక్షణపై అటవీశాఖ అధికారులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించామన్నారు. సమావేశంలో ఎస్ సి ఎఫ్ బెనార్ట్ రాజా, మాచర్ల రేంజ్ ఆఫీసర్ ఆర్ శేఖర్, వినుకొండ రేంజర్ సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.



చిలకలూరిపేటలో రేపు నీటిసరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఈ నెల 10వ తేదీన ఉదయం ఆరు గంటల నుండి 11 ఉదయం ఆరు గంటల వరకు పట్టణానికి నీటి సరఫరా నిలిపివేయనున్నారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.గోవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయం గమనించాలని విజ్ఞప్తి చేశారు. సరిపడా నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. నేషనల్ హైవే అథారిటి వారు నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు వద్ద పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే పైపు లైన్ల అలైన్‌మెంట్ మార్పు చేసి ఇంటర్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నీటిసరఫరా ను గురువారం నిలిపివేస్తున్నారు.



1500 మందికి అన్నదానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక రైతు బజార్ వద్ద మంగళవారం మద్దిబోయిన వెంకటేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో దాదాపు పదిహేను వందల మంది వృద్ధులకు, నిరుపేదలకు, యాచకులకు, దుప్పట్లు, పండ్లు పంపిణీ, అన్నదానం చేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ కుమారుడు మద్దిబోయిన వెంకటేష్ 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు.తొలుత మదర్ థెరిస్సా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమనికి ముఖ్యఅతిథులుగా మాజీ జి.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, ఆర్‌కె హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రామకృష్ణ, టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ జమాల్ బాషా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, ఆడిటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణంతో అమరేశ్వరస్వామి ఆలయం మూసివేత

ప్రజాశక్తి - అమరావతి



చంద్రగ్రహణం సందర్భంగా స్థానిక శ్రీఅమరేశ్వర స్వామి ఆలయ దేవస్థానం మంగళవారం ఉదయం పది గంటల నుంచి బుధవారం ఉదయం వరకు ఆలయ ముఖ ద్వారం మూసి వేశారు. ఈ విషయాన్ని కార్య నిర్వహణ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. సం ప్రోక్షణ అనంతరం బుధవారం ఉదయం 6 గంటలకు దేవాలయం తెరుస్తామని, ఈ విషయాన్ని భక్తులు గ్రహించాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి



పట్టణంలోని 14వ వార్డు నివాసి షేక్ ముక్తుం బుడే మంగళవారం మధ్యాహ్నం అనారోగ్య కారణంగా మృతి చెందారు. వార్డు వాలంటీర్ ద్వారా విషయం తెలుసుకొని వెంటనే వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీనివాసచారి బీమా క్లైమ్ నమోదు చేశారు. ప్రభుత్వ తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు 14 వార్డు కౌన్సిలర్ శ్రీ గడ్డం శ్రీ లత వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ముక్తుం బుడే భార్య అయినా షేక్ రంజాన్ బి కి అందజేశారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమే

గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి - పిడుగురాళ్ల



అభివృద్ధి కోసం గురజాల పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో చర్చకు తాను సిద్ధమేనని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో ఓటమి ఎలా ఉంటుందో యరపతినేనికి మళ్ళీ చూపిస్తాం, శాశ్వతంగా గుంటూరులో కూర్చునీ రామకోటి రాసుకునేలా చేస్తామన్నారు. చిన్నప్పుడు నుండి చదువు సంజలు లేకపోవడం తో మతిలేని శ్రీనివాసరావుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. అభివృద్ధిపై గురజాల సెంటర్లో చర్చ పెట్టండి 'ఒక్కడినే వస్తా.. లెక్కలతో వస్తా.. లెక్కలు తేల్చుకొని వెళ్తాను' అని అన్నారు. యరపతినేని సీట్ గురించి ఆయనకు అభద్రతాభావంలో ఉన్నారన్నారు. 40 ఏళ్ల నుండి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేయలేదని వాళ్ళ నాయకులే చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. గత పాలనలో పిడుగురాళ్లలో బైపాస్ రోడ్డు పూర్తి చేయలేకపోయాడని, తాము మరో నాలుగు నెలల్లో బైపాస్ పూర్తి చేయబోతున్నామన్నారు.

ఎవరు చేశారో త్వరలో చూపిస్తారు

మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల



అభివృద్ధి ఎవరు చేశారో చేశారో త్వరలోనే ప్రజలు చూపి స్తారని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీ ని వా స రా వు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ 'రామకోటి రాపిస్తానో నీ చేత శీను కోటి రాపిస్తానో త్వరలోనే చూపిస్తా తొందర పడకంటూ' ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డిపై మండిపడ్డారు. గురజాల నియోజకవర్గంలో 'మీ తాత బ్రహ్మానందరెడ్డి, మీ నాన్న కృష్ణారెడ్డి ఓడిపోలేదా? రాజకీయాల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు సిగ్గులేకుండా అభివృద్ధి చేశామని చెబుతున్నారు' అంటూ కాసు మహేష్‌రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'నీకు ఇక్కడ సీటు లేదు నువ్వు ఎప్పటికైనా ఇక్కడి నుంచి వెళ్ళి పోతావు.. మీ నాయకులు, కార్యకర్తలు ఉద్వేగాలకు గురిచేస్తే వారే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది' అని అన్నారు. త్వరలోనే తన రాజకీయం ఏంటో చూపిస్తానని యరపతినేని అన్నారు.

'ఈడబ్ల్యూఎస్ కోటాపై సుప్రీం తీర్పు బాధాకరం'

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఈడబ్ల్యూఎస్ కోటాపై అత్యున్నత మైన న్యాయస్థానం పది శాతం రిజర్వేషన్లు కల్పించటం చాలా బాధాకరమని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యా,వైద్యం, ఉపాధి, వ్యాపార రంగాలలో అగ్రవర్ణాలదే పెద్ద పాత్ర అని, అటువంటప్పుడు వారికి రిజర్వేషన్లు అవసరమా? అని ప్రశ్నించారు.

రాజకీయాల్లో వారి కంటూ ప్రధానమైన ముద్ర వేసుకుంటున్నారని అన్నారు. 50 శాతం రిజర్వేషన్లు మించకూడదని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం దీనిపైన జనాభా ప్రాతిపదినా పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ఎస్సి,ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతోందని, మన రాష్ట్రంలో ఈ సామాజిక వర్గంలో బీసీ సామాజిక వర్గాలని కలిపే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం దానిపై స్పందించటంలేదని విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య బాటనే అనుసరిస్తామని అన్నారు.



మాదల అభివృద్ధికి కృషి : అంబటి

ప్రజాశక్తి - ముప్పాళ్ల

నవరత్నాల పథకం ద్వారా ప్రతి ఇంటికి ప్రతి నెలా ఏదో ఒక సంక్షేమ సాయం అందుతోందని, తద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని మాదలలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.20 లక్షల నిధులతో సిసి రోడ్లు, మురుగు కాలువ నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, పల్లెల్లో ఉన్న ఇతర సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతి నిధులు, అధికారులు కృషి చేయా లన్నారు. మాదల అభివృద్ధికి నిధులు సమీ కరించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.పద్మ, జెడ్పిటిసి సభ్యులు ఎస్.చంద్రకళ, ఎస్.కోటేశ్వరమ్మ, ఎంపిటిసిలు జి. నాగ అంజిబాబు, చిన్న మహబూబ్,, ఉపసర్పంచ్ సైదా పాల్గొన్నారు.

మల్లాదిలో 'గడపగడపకు'

ప్రజాశక్తి - అమరావతి

మండల పరిధిలోని మల్లాదిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముందు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గడప గడపకు వెళ్లి కర పత్రాలను అందజేశారు. మల్లాది ఎస్సీ కాలనీతో పాటు పొందుగులలో కూడా ఆయన పర్యటించారు. మల్లాదిలో రేపు కూడా 'గడప గడపకు' కొనసాగనుంది.

వినుకొండకు గుర్తింపు తెస్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని ముప్పరాజువారిపాలెం సచివాలయం పరిధిలోని తిమ్మాపురం, గాంధీనగర్ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో వినుకొండ నియోజకవర్గానికి గుర్తింపు తీసుకొస్తామన్నారు. ఎంపిపి జయరాంరెడ్డి, ఎమ్మార్వో మధుబాబు, ఎంపిడిఓ జిలాని బాషా, మండల పార్టీ ప్రెసిడెంట్ ఎన్. నాగిరెడ్డి, జడ్పిటిసి జె. సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.





క్రీడాకారునికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ప్రోత్సాహం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రతిభ కలిగిన క్రీడాకారులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ప్రోత్సాహం అందిస్తుందని ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. స్థానిక డిఆర్‌యన్ఎస్‌సివిఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థి, స్థానిక రాగన్నపాలెంకు చెందిన టి.తిరుమల ఇండో-నేపాల్ టి-20 క్రికెట్ టోర్నమెంటుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలను జాన్ సైదా సత్క రించారు.

ఆర్థిక చేయూత కింద రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో రొటేరియన్, సిఆర్ కళాశాల విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, 15వ వార్డ్ కౌన్సిలర్ జె. సుబ్బారావు, నాదెండ్ల మండల వైసిపి అధ్యక్షులు జి.శ్రీనివాసరెడ్డి, శేషురెడ్డి, రాగన్నపాలెం యువత తది తరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

పేదరికంలో ఉన్న దళితులకు ప్రభుత్వం మూడు ఎకరాలు భూమి ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పాత మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం జన చైతన్య ప్రచార కమిటీ, జన జాగృతి ఆధ్వర్యంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, ఆర్థికంగా దళితులు ఎదగాలంటే ప్రభుత్వం ఉచితంగా భూమి ఇవ్వాలని కోరారు. అలాగే బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం కూడా అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.రామారావు, జన చైతన్య ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల ఏసోబు, సొసైటీ అధ్యక్షులు మేకల మోహన్‌రావు, వివిధ దళిత సంఘాల నాయకులు కే.ఝాన్సీ, సిహెచ్. విక్టర్ పాల్, పి బాబురావు, జి రమేష్, బి నాగరాజు, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.


చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

యర్రబాలెంలో తాగునీటికి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం యర్రబాలెం కొండపై కాలినడకన వెళ్లి అంజనేయ స్వామిని దర్శించుకోని అధికారులతో చర్చించారు. తాగు నీరు అందించడానికి వాటర్ ట్యాంక్ నిర్మించాలని అలాగే కొండపై టూరిజం డెవలప్‌మెంట్ చేసేందుకు కార్పొరేషన్ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కోనేరు పుష్కరిణి, గుడిని, చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇప్పటంలో పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

బాధితులకు నష్టపరిహారం ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి, జనసేన శ్రేణులు పాలాభిషేకం చేశారు. గత నాలుగు రోజులు క్రితం గ్రామంలో చోటు చేసుకున్న, రోడ్డు విస్తరణ పనులలో ఇల్లు కోల్పోయిన బాధితులను, పరామర్శించడానికి శనివారం వచ్చిన జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ మంగళవారం బాధితులకు ఒక్కో ఇంటికి లక్ష రూపాయలు నష్టపరిహారాన్ని తన వంతు సహాయంగా అందిస్తామని ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జనసేన నాయకులు ఇప్పటం గ్రామంలోని రామాలయం సెంటర్ వద్ద, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నష్టపరిహారాన్ని ప్రకటించిన జనసేన అధినేతకు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, బడే కోమలి, ఇప్పటం గ్రామ పార్టీ అధ్యక్షులు టి. నరసింహ, జనసేన నాయకులు టి. శ్రీధర్, సాదు చంద్రశేఖర్, పి. వేణు, డి. శివ నాగేంద్రం తదితర జనసేన మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పగడ్బందీగా సిఎం పర్యటన ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 11న జిల్లాలో పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సిఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర కమిషనరు కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు మెడికల్ కాలేజిలో స్వర్ణోత్సవాల పైలాన్ ఆవిష్కరణతో పాటు, శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే అబుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ సభలో పాల్గొంటారన్నారు. మెడికల్ కళాశాలలోని పైలాన్ వద్ద, శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

మందిరంలో అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు విధులు కేటాయించిన అధికారులు సమన్వయంతో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మైనారిటీ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ ఖాదర్ వలీ, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ ఘనీ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, డిఈఓ శైలజ పాల్గొన్నారు.

పొదుపు సంఘం సభ్యురాలు అదృశ్యంపై ఫిర్యాదు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న పొదుపు సభ్యులు

ప్రజాశక్తి-తెనాలి : పొదుపు సంఘం సభ్యురాలు అదృశ్యంపై గ్రూపు సభ్యులు పట్టణ త్రీటౌన్ పోలీసులకు పిర్యాదు చేశారు. పట్టణలోని 23వ వార్డు రిసోర్స్ పర్సన్ లక్ష్మి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తన పరిధిలోని థెరిసా గ్రూపు సభ్యురాలు ఈనెల ఒకటిన ఇంటి నుంచి వెళ్ళిపోయినట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. తనకున్న 30 పొదుపు సంఘాలలో థెరిసా గ్రూపులో పెద్దిబోయిన స్వాతి సభ్యురాలని, గ్రూపు ద్వారా హౌసింగ్ లోన్ రూ.50వేలు, వ్యక్తిగత రుణం రూ.60వేలు పొందిందన్నారు. అలాగే మేరి గ్రూపులో స్వాతి అత్త కూడా ఉంది. ఆమె రూ.లక్ష వ్యక్తిగత రుణంగా, రూ.35వేలు హౌసింగ్ లోన్‌గా పొందిందన్నారు. అయితే గత రెండె నెలలుగా స్వాతి తిరిగి చెల్లిచంటంలేదని, అలాగే ఆమె అత్త ఆరునెలలుగా రుణం చెల్లించటంలేదన్నారు. ఈ నేపథ్యంలో రుణం చెల్లించాలని పలుమార్లు హెచ్చరించామని, రుణం తిరిగిచెల్లించకపోగా ఇంటి నుంచి వెళ్ళి పోయినట్లు తెలిసిందని, విషయాన్ని మెప్మా అధికారులకు తెలియజేసి, గ్రూపు సభ్యులతో కలిసి పోలీసులకూ పిర్యాదు చేసినట్లు లక్ష్మి తెలిపింది. దీనిపై సిఐ యు.శ్రీనివాసులు, ఎస్ఐ విజయ్‌కుమార్ వివరణ కోసం సంప్రదించగా స్పందించలేదు. మరో ఎస్ఐ కలగయ్య విషయం తనకేమీ తెలియదని బదులిచ్చారు. అయితే పొదుపు సంఘం తరపున సభ్యులతో సహా స్టేషన్‌కు వెళ్ళి పిర్యాదు చేసినట్లు లక్ష్మి స్పష్టంగా చెబుతున్నా, పోలీసు స్టేషన్ సిబ్బంది మాత్రం ఎలాంటి సమాచారం లేదని చెప్పటం విశేషం.

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-మేడికొండూరు

మండలంలోని అన్ని గ్రామాలలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తహశీల్దార్ జి. కరుణ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం జరిగింది. మండలంలో ఇప్పటి వరకు 2010 ప్లాట్లను లబ్ధిదారులకు ఇవ్వగా అందులో 1000 మాత్రమే నిర్మాణాలు జరిగాయని తహశీల్దార్ కరుణకుమార్ అన్నారు. ఇల్లు నిర్మాణాలపై పంచాయతీరాజ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీలు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని తెలిపారు. నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి అందించాల్సిన ఇనుము,


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ కరుణ కుమార్

ఇసుక, సిమెంట్ వారికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం శోభారాణి, మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ దివ్య, యుపిఆర్ డి. రవికుమార్, మండలంలోని 14 గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పంచాయతీరాజ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొత్త హరికుమార్

శుభ్రం వాటర్ ప్రచార చిత్రం ప్రదర్శన

ప్రజాశక్తి -తెనాలి

పట్టణంలో తొలిసారిగా సెన్సార్ ఆమోదం పొందిన కుమార్ సంస్థల' శుభ్రం ' వాటర్ ప్రచార చిత్రాన్ని మంగళవారం కుమార్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ప్రదర్శించారు. దర్శకుడు దిలీప్ రాజా ఒక్క డైలాగు లేకుండా చిత్రీకరించి సెన్సార్ ఆమోదం పొంది మొట్టమొదట తెనాలిలో విడుదల చేశారు. కుమార్ సంస్థల జనరల్ మేనేజర్ విఆర్ ప్రసాద్ స్విచ్ ఆన్ చేశారు. ప్రదర్శన అనంతరం జరిగిన సభలో కుమార్ పంప్స్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కొత్త హరికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ ఇలాంటి ప్రి-రిలీజ్ ఈవెంట్స్ హైదరాబాద్ కే పరిమితం కాకుండా ఇకపై తెనాలిలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. సెన్సార్ పూర్తిచేసుకున్న శుభ్రం వాటర్ ప్రచార చిత్రాన్ని క్యూబ్ సిస్టం ద్వారా తెలుగురాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల విషయంపై స్పష్టత తీసుకుంటామని కుమార్ సంస్థల ప్రొడక్షన్ జనరల్ మేనేజర్ కృష్ణ కుమార్ తెలిపారు. కెమెరామెన్ మైనేని హరి శ్రీనివాస్, ఎడిటర్ ఎన్. వంశీ,ప్రొడక్షన్ మేనేజర్ మిలటరీ ప్రసాద్ లకు కుమార్ మార్కెటింగ్ మేనేజర్ హరికుమార్ మేమొంటోలను అందజేశారు. సమావేశంలో ఎం.సత్య ప్రసాద్, కేవియస్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న రైతు సంఘం నాయకులు

రేపటి రైతు సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని, ఇతర రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 10న పెదనందిపాడులో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘాల నాయకులు జంపని రామారావు అన్నారు. మంగళవారం గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ ఆయన మాట్లాడారు. మండలంలోని నాగులపాడు, పుసులూరు, కట్రపాడు, గోగులమూడి, రాయపాడు, ఏబీ పాలెం, అన్నపర్రు, పర్చూరు మండలంలో చిన్న నందిపాడు, ఇనగల్లు, అడుసుమల్లి గ్రామాలలో కరపత్రాలు పంచుతూ, గ్రూప్ సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఈ ప్రాంత రైతులు, రైతు సంఘాలు గుంటూరు ఛానల్ పొడిగింపు కొరకు పోరాటం నిర్వహిస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ, పొలాలలోకి నీరు రావడం లేదన్నారు. ప్రజలు తాగునీరుకై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. గుంటూరు ఛానల్ పొడిగింపుకు నిధులు వెంటనే కేటాయించాలని, భూసేకరణ చేయాలని డిమాండ్ చేశారు.అధిక వర్షాలు, వరదల వల్ల పత్తి, మిరప, సోయా చిక్కుడు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రాల అధికారులు క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చుక్కా యానాదులు, దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకట శివరావు పాల్గొన్నారు.



వడ్డేశ్వరంలో ఇంటింటికీ దళిత తేజం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వడ్డేశ్వరంలో ఇంటింటికి దళిత తేజం కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అమలు చేయకుండా, దళితుల భూములనే అబివృద్ధి పేరుతో లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, మండల కోఆర్డినేటర్ కె.మధు బాబు, ఎం.సుబ్రహ్మణ్యం, గ్రామ అధ్యక్షులు ఈ. బాబు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎస్.కె కాలేశా, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి జ్యోతి బస్, తాడేపల్లి మండల ఎస్సీ సెల్ నాయకులు వడ్డేశ్వరం అబ్రహం, ఎస్కే నాగూర్ వలి, పాల్గొన్నారు.

200 మందికే నేతన్న నేస్తం వర్తించడం అన్యాయం

ప్రజాశక్తి - మంగళగిరి:మంగళగిరి పట్టణంలో చేనేత కార్మికులు 2400 మంది ఉంటే కేవలం 200 మందికి మాత్రమే నేతన్న నేస్తం పథకం వర్తింపజేయడం అన్యాయమని టిడిపి నాయకులు విమర్శించారు. మంగళవారం రాత్రి పట్నంలోని పదో వార్డులో బాదుడే బాదుడు కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటికి తిరుగుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపైనా, అధిక ధరలతో వేస్తున్న భారాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డి.రాజు, కార్యదర్శి షేక్ రియాజ్, షేక్ నజీర్, జి.దుర్గారావు, జి. ధనుంజయ రావు, టి.జానకి దేవి, ఆరుద్ర భూలక్ష్మి పాల్గొన్నారు.

20వ తేదీ నాటికి ఆర్‌ఒఆర్ సిద్ధం చేయండి

- ఇళ్ల స్థలాల పంపకానికి వివాదాల్లేని భూమిని సేకరించండి
- అధికారులతో సమీక్షలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తొలివిడతగా భూ రీసర్వే జరిగిన 8 గ్రామాల్లో ఈ నెల 20వ తేదీ లోపు తుది ఆర్వోఆర్‌ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ హాలు నుండి రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించారు. రీసర్వే పనులు పెండింగ్‌లో ఉన్న 30 గ్రామాల్లో ఈనెల 18 నాటికి 'నంబర్ 13' నోటిఫికేషన్ విడుదల చేసి తుది ఆర్‌ఒఆర్‌ను సిద్ధం చేయాలని సూచించారు. వన్ టైం సెటిల్మెంట్ పథకంలో సమస్యలు, పట్టాల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇకెవైసిలో వెనుకబడిన మండలాలు పనులు పూర్తి చేయాలన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

జిల్లాలో జగనన్న కాలనీ లే అవుట్లు వేయని ప్రాంతాల్లో వెంటనే భూ సేకరణ చేసి లే అవుట్లు సిద్ధం చేయాలని, ఈ క్రమంలో భవిష్యత్‌లో సమస్యలు రాకుండా ఉండే భూములు చూడాలని సూచించారు. జగనన్న కాలనీలో లబ్ధిదారులు ఎవరైనా చనిపోతే ఆ ప్లాటు వారి కుటుంబీకులకు చెందేలా పట్టాలివ్వాలని చెప్పారు. సమీక్షలో జెసి ఎ.శ్యాంప్రసాద్, డిఆర్‌ఒ వినాయకం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతకుమార్ పాల్గొన్నారు.

హెల్త్ అలవెన్స్ రికవరీ ఉత్తర్వులు నిలుపుదలపై హర్షం

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ రికవరీ లేకుండా, బకాయిల చెల్లింపునకు సంబంధించి స్పష్టత ఇస్తూ రాష్ట్ర ఖజానా శాఖ ఉత్తర్వులు ఇచ్చిందని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బి.ముత్యాలరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జులైలో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం హెల్త్ అలవెన్స్ కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చిందని, తాజాగా సదరు బకాయిలు రికవరీ చేయాలని ప్రభుత్వం ఖజానా శాఖ ద్వారా ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఈనెల 5న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టామని తెలిపారు. ఫలితంగా ప్రభుత్వం రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించుకున్నదని పేర్కొన్నారు.

తాడేపల్లిలో బాలోత్సవం కార్యాలయం

- ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రారంభం
- పిల్లల్లో సామాజిక చైతన్యం పెంచాలని ఆకాంక్ష

ప్రజాశక్తి - తాడేపల్లి

మంగళగిరి - తాడేపల్లి బాలోత్సవం (మొదటి పిల్లల పండుగ) కార్యాలయం మంగళవారం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం సమీపంలో ప్రముఖులు మధ్య ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. అనంతరం పలువురు మాట్లాడుతూ సమాజంలో మార్పులను ఎప్పటికప్పుడు వారికి అర్థమయ్యే రీతిలో పిల్లలను ప్రోత్సహించడానికి ఆటలు, పాటలు, సాంస్కృతిక, కళా ప్రదర్శనలు వారిలో వెల్లివిరిసేలా బాలోత్సవం తరహా తోడ్పడతాయని చెప్పారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతంతోపాటు దుగ్గిరాల, తుళ్లూరు మండలాల్లోని 210 పాఠశాలలకు బాలోత్సవ బ్రోచర్‌లు అందిస్తామని, ఇప్పటికే 175 పాఠశాలలకు సమాచారం తెలిపామని అన్నారు. డిసెంబరు 6, 7 తేదీల్లో కెఎల్.యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో 4 వేల మంది చిన్నారులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఈ కాలంలో పిల్లల ప్రతిభాపాఠవాలు, శక్తియుక్తులు పెరుగుతున్నాయని, మరోవైపు వ్యాయామం, శారీరక శ్రమ, పల్లె వాతావరణం ఆటలు తగ్గిపోతున్నాయని చెప్పారు. బట్టీబట్టే చదువులు, హోంవర్క్ యుద్ధం వంటివి విద్యార్థుల జీవితంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. ఉరుకుల పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీనపడ్డాయని, సాటి వానికి సాయపడదామనే భావన కొరవడుతోందని అన్నారు. ప్రస్తుతం కుటుంబంలో పిల్లలు ఎన్ని నేర్చుకున్నా వాటిని ప్రదర్శించేందుకు వేదికలు, వేడుకలు పెద్దగా అవకాశాలు కల్పించబడటం లేదని, ఇళ్ళల్లో పెద్దవారున్నా పిల్లలకు కేటాయించే సమయం చాలడం లేదని, కథలు, విలువలు చెప్పే అవకాశాలు తగ్గిపోతున్నాయని వివరించారు. మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి కొంతైనా తిరిగి ఇవ్వాలనే సామాజిక చైతన్యం పిల్లల్లో పెరగాలని ఆకాంక్షించారు. మనమంతా ఒక్కటే అనే భావన విద్యార్థుల్లో కలిగించాలని, అందుకు అందరూ కృషి చేయాలని కోరారు. తొలత వివిధ విభాగాలను మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు టి.సతీష్, ఫ్యూజన్ ఫుడ్ అండ్ బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పి.లక్ష్మి, ఆంధ్ర నాటక కళాపరిషత్ ఛైర్మన్ నన్నపనేని నాగేశ్వరరావు ప్రారంభించగా బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, నిర్మల జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వివి.ప్రసాద్, కెఎల్.యూని వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.శ్రీపతిరాయ్, బాలోత్సవాల రాష్ట్ర సమన్వయకర్త పిన్నమనేని మురళీకృష్ణ, మాజీ సైనికోద్యోగి గోపాలం సాంబశివరావు, తాడేపల్లి పంచాయతీ మాజీ కార్యదర్శి వై.మల్లారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనీల్ కుమార్, రాష్ట్ర బాధ్యులు గాదె సుబ్బారెడ్డి, అమరావతి బాల్సోతవం నిర్వాహకులు ఐజక్ న్యూటన్, ఎం.భాగ్యరాజు పాల్గొన్నారు.


బోర్డును ఆవిష్కరిస్తున్న ఫ్యూజన్ ఫుడ్ అండ్ బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పి.లక్ష్మి

5 వేల మొక్కలు పెంచితే రూ.30 వేల ప్రోత్సాహం

- ఇంటింటికీ మునగ చెట్టు
- ఉపాధి హామీ నిబంధనల్లో మార్పులు
- కొత్తగా పెళ్లయితే జాబ్ కార్డులను వేరు చేస్తాం
- డ్వామా పల్నాడు జిల్లా పీడీ జోసఫ్‌కుమార్


మాట్లాడుతున్న జోసఫ్‌కుమార్

ప్రజాశక్తి - వినుకొండ

ఉపాధి హామీ ద్వారా మునగ నర్సరీలకు కల్పిస్తున్న ప్రోత్సాహాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా డ్వామా పీడీ జోసెఫ్ కుమార్ కోరారు. ఈ మేరకు వినుకొండ మున్సిపల్ కౌన్సిల్ హాలులో మంగళవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన దీనిపై వివరించారు. అనంతరం పంచాయతీరాజ్ అతిథి గృహంలో విలేకర్లతో మాట్లాడారు. రక్తహీనత నివారణకు ఔషదంగా ఉపయోగపడే మునగ పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ మునగచెట్టు లక్ష్యంగా ఎంచుకుందని చెప్పారు. ఇందులో భాగంగా మునగ నర్సరీలను ప్రోత్సహిస్తున్నామని, 5 సెంటర్లలో ఓపెన్ నెట్ల ద్వారా మునగ నర్సరీలకు రాయితీ ఇస్తామని తెలిపారు. 5 వేల మొక్కలు పెంచడం వల్ల 15 వేల కూలీ కింద, మరో రూ.15 వేలు మెటీరియల్ కింద చెల్లిస్తామన్నారు. మునగ మొక్కల పంట మూడు నెలల్లో ముగుస్తుందని, కనీసం ఐదు సెంట్లు నుండి ఎన్ని ఎకరాల్లో అయినా మునగ నర్సరీ వేసిన ఆయా స్థాయిల్లో రాయితీలు పొందొచ్చని వివరించారు. నర్సరీల ద్వారా సాగుచేసిన మునగ మొక్కలను ఆయా గ్రామాల్లోని ప్రజలకు అందిస్తామని, ఉద్యాన పంటలైన గులాబీ, మల్లె తదితర పంటలకు ఉపాధి హామీ ద్వారా రాయితీలు లభిస్తాయని, రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు.

ఇదిలా ఉండగా గత మూడు నెలలకు ఉపాధి హామీ ద్వారా 45 లక్షల పని దినాలు లక్ష్యానికి గాను 60 లక్షల పది దినాలు పూర్తి చేశామన్నారు. 2023 మార్చి నాటికి పల్నాడు జిల్లా 64 లక్షలు పని దినాలను లక్ష్యంగా ఇచ్చారని, ఇప్పటికే 60 లక్షల 8 వేల పని దినాలు పూర్తి చేశామని చెప్పారు. గతంలో మాదిరి పనులు చేయడానికి వీల్లేకుండా 20 పనులు సెల్ఫ్‌లో పరిమితిని గుర్తించి పూర్తి చేసిన తర్వాతే మరో 20 పనులు ఇచ్చేలా నిబంధనల్లో మార్పులొచ్చాయని తెలిపారు. ఎన్ఐసి యాప్ ద్వారా కూలీల హాజరు 100 శాతం నమోదయ్యేలా ఆన్లైన్ ఎన్ఎంఎంఎస్ ద్వారా చేయక తప్పదన్నారు. వివాహమైన వారికి కొత్త జాబ్ కార్డులు మంజూరు చేస్తామని, ఒకే ఇంట్లో మూడు నాలుగు ఉన్న జాబ్ కార్డులను వేరు చేస్తామని వివరించారు. సమావేశంలో ఎపిడి బూసిరెడ్డి, డిఎల్‌డిఒ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

లక్ష మొక్కల పెంపకం కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి - దుగ్గిరాల

లక్ష మొక్కల పెంపకానికి అవసరమైన స్థలాన్ని మండలంలోని పెదపాలెం జెడ్‌పి పాఠశాలలో గుంటూరు జిల్లా డ్వామా పీడీ యుగంధర్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఉపాధి హామీ ద్వారా రూ.10 లక్షలతో ఈ పథకం అమలుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నీడనిచ్చే వివిధ రకాల విత్తనాలను తీసుకొచ్చి, వాటిని నాటి మొక్కలుగా పెరిగిన తర్వాత జిల్లా వ్యాప్తంగా సరఫరా చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీల ద్వారానే మొక్కల్ని పెంచుతామని చెప్పారు. పరిశీలనలో సర్పంచ్ పి.కృష్ణప్రసాద్,. ఎపిఒ మధుబాల, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న యుగంధర్‌కుమార్

కిట్స్ అధ్యాపకురాలికి ఉత్తమ ఎడ్యుకేటర్‌గా గుర్తింపు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ షీలాదేవి ప్రతిష్టాత్మక గూగుల్ సంస్థ నిర్వహించిన బూట్ క్యాంప్‌లో ప్రతిభ చూపి ఉత్తమ ఎడ్యుకేటర్‌గా ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఈ ఏడాది జూన్ 11-16 తేదీల్లో గూగుల్ ఆండ్రాయిండ్ డెవలపర్ టీమ్ నిర్వహించిన బూట్ క్యాంప్‌లో పాల్గొన్న షీలాదేవి.. కోట్లిన్‌ని ఉపయోగిస్తూ ఆండ్రాయిడ్ యాప్ డెవలప్‌మెంట్‌లో బేసిక్స్‌ను ఆన్‌లైన్ పద్ధతిలో అధ్యయనం చేశారన్నారు. యాప్‌ల అభివృద్ధిలో నూతన మెలకువలను విద్యార్థులకు విశదపరిచేలా నిర్వహించిన ఈ తర్ఫీదులో షీలాదేవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ ఘనత సాధించిన షీలాదేవిని, ఆమెకు తోడ్పాటును అందించిన విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.రమేష్‌ను కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు అభినందించారు.




షీలాదేవిని అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్

పెద్దనోట్ల రద్దు వల్ల ఫలితం శూన్యం

ప్రజాశక్తి-గుంటూరు

పెద్దనోట్ల రద్దు పాలకుల ఘోర వైఫల్యమని, ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలేవీ నెరవేరకపోగా నల్లధనం నిల్వదారులకే పెద్ద నోట్లరద్దు ఉపయోగపడిందని విశ్లేషకులు, మేధావులు పేర్కొన్నారు. పెద్ద నోట్ల రద్దుకు ఆరేళ్లయిన సందర్భంగా అరండల్‌పేట, అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లాడుతూ ఈ పెద్దనోట్ల రద్దు లక్ష్యం సాధించబడిందా? అనే అంశంపై ఆరేళ్ల తర్వాత ఐదుగురు జడ్జీలతో సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఏర్పాటైందన్నారు. తీర్పు తీరు తెన్నులు ఎలాఉన్నా పెద్దనోట్ల రద్దు నిర్ణయ ఫలితాలు, పర్యవసానాల మంచి చెడ్డల గురించి చర్చలో అనేక అంశాలు వెలుగులోకి వస్తాయన్నారు. పాలకుల మాటలను వాటి పరిస్థితి, ప్రహసనాలను జనాలకు మరోసారి గుర్తుకు తెస్తాయన్నారు. విశ్రాంత ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో లెక్కాపత్రం లేని డబ్బు ప్రవాహాన్ని చూసిన తరువాత పశ్చిమ బెంగాల్ మంత్రి చటర్జీ, అతని సన్నిహితురాలు అపర్ణ ముఖర్జీ ఇండ్లలో దొరికి అధికారికంగా ప్రకటించిన రూ.49.80 కోట్ల నగదు కట్టలు, రూ.5 కోట్ల బంగారం లెక్కలు చూస్తుంటే పెద్ద నోట్ల రద్దు లక్ష్యం ఎవరికి ఉపయోగపడిందో అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్.వి.సింగరయ్య, వెంకటరత్నం, సుబ్బారెడ్డి ప్రసంగించారు.



మాట్లాడుతున్న చంద్రయ్య